www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -201 గురువారం 3 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## ఢిల్లీలో డ్రగ్స్ కలకలం

- రూ.2వేలకోట్ల విలువైన కొకైన్ సీజ్
- పక్కా సమాచారం మేరకు స్పెషల్ టీం సౌత్ ఢిల్లీలో దాడులు
- నిందితుల నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను స్వాధీనం
- ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం

# బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్

- నేటి నుంచే రంగంలోకి..
- బాధితులను ఆదుకునేందుకు నేటి నుంచే తమ పోరాటం ఉంటుంది
- పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది
- ఈసారి మేము ఏదీ చెప్పి చేయం
- హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు
- ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు.
- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ప్రజావినికిడి,హైదరాబాద్ :

హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ రేపు(గురువారం) ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు నేటి నుంచే తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు - మిగతా 3లో



## గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి కృషి

- 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'ను ప్రారంభించిన ప్రధాని
- సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
- 5 కోట్లకు పైగామంది లబ్ధి పొందుతారు
- భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది
- 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయి

# ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్

- మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..?
- మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదు
- మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు
- బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు..?
- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు లాంటిది



ప్రజావినికిడి,హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని మిగతాది 2లో...



## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు..

- భారతీయులకు సూచన
- ఇజ్రాయెల్‌పై ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు
- ఆ దేశంలో ఉన్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలి
- సహాయ సహకారాల కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలి
- పరిస్థితులు, భద్రతా పరిస్థితిలో తీవ్రతను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది

# హైడ్రా వాటినే కూల్చివేస్తోంది

- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే కూల్చివేస్తోందని వెల్లడి
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపణ
- రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం లేదన్న పీసీసీ చీఫ్



ప్రజావినికిడి,హైదరాబాద్ :

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చివేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపించారు. అందుకే వారు హైడ్రా కూల్చివేతలకు భయపడుతున్నారన్నారు. అసలు రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం ఏమిటి? అని నిలదీశారు. మిగతాది 2లో...

# రేవంత్ బిగ్ టాస్క్



- రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు అవుతోంది.
- కానీ.. ఇంతవరకు విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు
- ఆలస్యం అవుతున్న కొద్దీ రోజురోజుకూ ఆశావహుల సంఖ్య పెరుగుతూనే ఉంది.
- ఇక రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు క్లారిటీ వస్తుందని అనుకుంటున్నప్పటికీ ప్రతిసారీ వాయిదా పడుతూనే ఉంది.
- ఆ ఆరుగురి ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది
- ఇప్పుడున్న కేబినెట్‌లోనూ చాలా వరకు నేతలు రేవంత్ కు తోడుగా నిలబడడం లేదనే టాక్ నడుస్తోంది
- దాంతో ఆ ఆరుగురి ఎంపిక ఆయన కనుసన్నల్లోనే జరగాలనే భావనతో రేవంత్

ప్రజావినికిడి,హైదరాబాద్ :

కేబినెట్ విస్తరణ ఇప్పుడు అప్పుడు అంటూ లీకులు ఇవ్వడమే తప్పితే.. ఇంతవరకు విస్తరించింది అయితే లేదు. అటు పార్లమెంట్ ఎన్నికలు ముగిసి కూడా వంద రోజులు ఎప్పుడో గడిచాయి. ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు అవుతోంది. కానీ.. ఇంతవరకు విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు. ఆలస్యం అవుతున్న కొద్దీ రోజురోజుకూ ఆశావహుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో అధిష్టానానికి పెద్ద టాస్కులా మారింది. కేబినెట్ విస్తరణపై.. ఇటు ముఖ్యమంత్రి, అటు అధిష్టానం మధ్యం సయోధ్య కుదరడం లేదనే ప్రచారం కూడా ఉంది. అటు రేవంత్ రెడ్డి సిఫారసులు చేస్తుండడం.. పలువురు సీనియర్లు కూడా వారికి తోచిన వారి పేర్లు ఇస్తుండడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు క్లారిటీ వస్తుందని అనుకుంటున్నప్పటికీ ప్రతిసారీ వాయిదా పడుతూనే ఉంది. ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ఢిల్లీకి 23 సార్లు వెళ్లారు. అందులో మెజార్టీ ప్రయాణాలు కేబినెట్ విస్తరణపై చర్చించేందుకు వెళ్లారని ప్రచారం. నిన్న సాయంత్రం కూడా రేవంత్ మరోసారి ఢిల్లీకి వెళ్లారు. దాంతో మరోసారి కేబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. రేవంత్ అధికారం చేపట్టాక 12 మందితో కేబినెట్ కొలువుదీరింది. మరో ఆరుగురికి ఛాన్స్ ఉండడంతో.. ఆ ఆరుగురి ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పుడున్న కేబినెట్‌లోనూ చాలా వరకు నేతలు మిగతాది 2లో...



# ఇకపై ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే !

- ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం.
- తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం
- ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు
- జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి

ప్రజావినికిడి,హైదరాబాద్ :

జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఇకపై ఆర్టీసీలో అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలే !

-మొదటిపేజీ తరువాయి

ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ శ్రీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ శ్రీమతి దేవజాని సందర్శనలో పాల్గొన్నారు.

తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి శ్రీ హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ శ్రీ షిగే రిజో కవహర, శ్రీ కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు



మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు. తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు."తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు.అనంతరం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించనున్నారు.ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు శ్రీ భట్టి పేర్కొన్నారు.

# ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు..? మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా..? అని కేటీఆర్ నిలదీశారు.

**కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు లాంటిది**

కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు లాంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బంగారు బాతును ఒకేసారి కోసుకుతినాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. రేపు ఎల్బీనగర్‌లో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్తాం.. ఎవరైనా అడ్డు వస్తే ఏం చేయాలో అది చేస్తామని కేటీఆర్ అన్నారు. ఇక సూపర్ ధనిక మంత్రిపై దాడుల తర్వాత ఈడీ మౌనం ఎందుకు వహించింది..? ఐదు రోజులైనా ఈడీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య బంధంలో ఇది ఒక నాటకమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ గాంధీ అనుమతి ఇచ్చాడు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ గాంధీ వెనుక ఉండి



పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తుండు. హైదరాబాద్ నగరంలో బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు చచ్చిపోతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ చచ్చిపోయాడు? తెలంగాణలో చిన్నపిల్ల గాడు పిలిచినా సరే వస్తాను అని చెప్పిన రాహుల్ గాంధీ.. ఇప్పుడు ఎక్కడ సచ్చాడో చెప్పాలని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**కొండా సురేఖ దొంగ ఏడుపులు..**
**పెడబొబ్బలు దేనికి..? ప్రశ్నించిన కేటీఆర్**

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు.. పెడబొబ్బలు దేనికి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమెపై ఎవరు మాట్లాడలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు.

ఇదే సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొండా సురేఖ గతంలో ఉచ్చ ఆగడం లేదా అని అనలేదా..? ఇంకా ఆమె గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి. గతంలో ఇదే కొండా సురేఖ మాట్లాడిన వీడియోలు పంపిస్తా మీకు కావాలంటే.. ఇదే కొండా సురేఖ హీరోయిన్ల ఫోన్లు టాప్ చేశారని కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా? వాళ్లకు మనోభావాలు ఉండవా? మాపైన అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడలేదా? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా.. వెంటనే ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ వేసి కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలి అని కేటీఆర్ సూచించారు.

**సూపర్ ధనిక మంత్రిపై దాడుల తర్వాత ఈడీ మౌనం ఎందుకు..?**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు వరుసగా రెండు రోజులు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లు, కార్యాలయాలపై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఈడీ దాడులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. సూపర్ ధనిక మంత్రిపై దాడుల తర్వాత ఈడీ మౌనం ఎందుకు వహించింది..? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఐదు రోజులైనా ఈడీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య బంధంలో ఇది ఒక నాటకమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈడీ వరుసగా రెండు రోజులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లు, కార్యాలయాలపై దాడులు చేస్తే కనీసం ఢిల్లీ పెద్దలెవరూ కూడా ఖండించలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహచర మంత్రులు సైతం ముఖం చాటేసినట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. ఈ అంశం ఇప్పుడు అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో చర్చనీయాంశంగా మారింది. ఇతర రాష్ట్రాల్లోని కాంగ్రెస్ నేతలు, ఆప్ వంటి కూటమి నేతలపై ఈడీ, సీబీఐ దాడులు జరిగితే కాంగ్రెస్ అగ్రనేతలు దర్యాప్తు సంస్థలు, కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడతారు. కానీ, పొంగులేటి విషయం లో సైలెంట్‌పై చర్చ జరుగుతున్నది.

## రేవంత్ బిగ్ టాస్క్

-మొదటిపేజీ తరువాయి

రేవంత్‌కు తోడుగా నిలబడడం లేదనే టాక్ నడుస్తోంది. దాంతో ఆ ఆరుగురి ఎంపిక ఆయన కనుసన్నల్లోనే జరగాలనే భావనతో రేవంత్ ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే.. సీఎంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న సందర్భంలో ఒకరిద్దరు మినహా మిగితా వారి నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు. బీఆర్ఎస్, బీజేపీలు నేరుగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నప్పటికీ వాటిని వ్యతిరేకించే వారు కరువయ్యారు.అందుకే.. మంత్రివర్గం నుంచి రేవంత్ కు పెద్దగా మద్దతు లభించడం లేదనే టాక్ వినిపిస్తోంది. అయితే.. రేవంత్ సిఫారసులకు పలువురు సీనియర్లు అడ్డు పడుతున్నారని తెలుస్తోంది. జమ్ము ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం కూడా తెలంగాణ కేబినెట్‌పై పెద్దగా దృష్టి సారించడం లేదు. మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు పూర్తికానున్నాయి. దాంతో ఇప్పుడు కేబినెట్ విస్తరణ అంశం తెరమీదకు వచ్చింది. ఇక నాన్చివేత ధోరణి అవలంబించకుండా.. ఏదో ఒకటి చేసి ఆ ఆరుగురిని ఎంపిక చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే.. అధిష్టానం నిర్ణయంలో సీఎం రేవంత్ సిఫారసులకు పెద్ద పీట వేస్తారా..? సీనియర్లకే ప్రాధాన్యత ఇస్తారా..? అనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ ఇచ్చిన పేర్లను ఫైనల్ చేసే అవకాశం ఉందని తెలుస్తున్నా.. రేవంత్‌కు ప్రిఫరెన్స్ ఇస్తే సీనియర్ల నుంచి ఎలాంటి వ్యతిరేకత వస్తుందా అని అధిష్టానం పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రాష్ట్రం ఆరుగురిని ఎంపిక చేసే అంశం మాత్రం కాంగ్రెస్ అధిష్టానానికి బిగ్ టాస్క్ అయింది.

# రాజస్థాన్ కేంద్రంగా సైబర్ నేరాలు

**హైదరాబాద్ :** అదంటే సినిమా కాబట్టి కాస్త లిబర్టీస్ ఉంటాయి. కానీ రియల్ లైఫ్ లో అలాంటి సంఘటన జరిగింది. చదువుతుంటే ఆశ్చర్యం అనిపించినప్పటికీ ఇది ముమ్మాటికి నిజం. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. జేబు తెలియకుండా పర్స్ కొట్టేసే థియరీని సైబర్ దొంగలు విజయవంతంగా అమలు చేస్తున్నారు. అయితే సైబర్ నేరగాళ్ల బారిన పడి కేవలం నిరక్షరాస్యులు మాత్రమే కాదు, చదువుకున్న వాళ్ళు కూడా మోసపోతున్నారు. డబ్బులను నష్టపోతున్నారు. షేర్ మార్కెట్ అని, క్రిప్టో కరెన్సీ అని, మీ ఇంట్లో మాదకద్రవ్యాలు ఉన్నాయని.. ఇలా రకరకాల కారణాలు చెప్పి సైబర్ మోసగాళ్ళు మోసం చేస్తున్నారు. ఇందుకోసం మ్యూల్ ఖాతాలు వాడుకుంటున్నారు. అలా డబ్బును ఆ ఖాతాల్లోకి మళ్లించుకుని.. ఆ తర్వాత డ్రా చేసుకుంటున్నారు. పోలీసులు రెస్పాండ్ అయ్యేలోపు తమ పని సులభంగా కానిచ్చేస్తున్నారు.. అయితే ఇటీవల తెలంగాణ సైబర్ పోలీసులకు ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువ కావడంతో.. కొంతకాలంగా వారు సీరియస్ గా దృష్టి సారించారు. ఈ మోసాలు ఎక్కడ నుంచి జరుగుతున్నాయి? ఎవరు చేస్తున్నారు? ఏ ప్రాంతం నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి? సైబర్ మోసగాళ్లు నగదును ఏ ఖాతాల మీదుగా తమ ఖాతాల్లోకి మళ్లిస్తున్నారు? అనే విషయాలపై పోలీసులు క్షుణ్ణంగా పరిశోధన సాగించగా మైండ్ బ్లాంక్ అయ్యే విషయాలు తెలిశాయి.ఈ మోసాలన్నీ కూడా రాజస్థాన్ కేంద్రంగా జరుగుతున్నట్టు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు గుర్తించారు. కొంతకాలంగా వారు పరిశోధన చేస్తుండగా వెల్లడైన వివరాల ఆధారంగా ఆపరేషన్ రాజస్థాన్ నిర్వహించారు. ఈ క్రమంలో వివిధ రూపాయలలో సైబర్ నేరాలకు పాల్పడిన 27 మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి భారీగా బ్యాంక్ చెక్ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు.. అయితే వీరంతా కూడా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నెట్వర్క్ ఏర్పాటు చేసుకొని మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అమాయకులను బురిడీ కొట్టించి, లేని పోనీ భయాలను సృష్టించి నగదు తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్టు సమాచారం. అయితే వారి వద్ద నుంచి కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు.. మరింత లోతుగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.. అయితే ఈ నేరాలకు పాల్పడుతున్న వారంతా టెక్నాలజీపై విపరీతమైన పట్టు ఉన్న వారిని పోలీసులు చెబుతుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.అయితే తెలంగాణ ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ విభాగాన్ని అత్యున్నతంగా ఆధునీకీకరించడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఒక ఫిర్యాదు అందిన వెంటనే స్పందిస్తున్నారు. సైబర్ మోసగాళ్లు డబ్బును తస్కరించకుండా ఉండేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వారు డబ్బులు డ్రా చేయకుండా బ్యాంకు ఖాతాలోనే ఫ్రీజ్ చేయించగలుగుతున్నారు.. సైబర్ పోలీసులు ఇలా ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ.. మోసగాళ్లు మాత్రం తమ నేరాలను తగ్గించడం లేదు. పైగా కొత్త కొత్త రూపాలలో అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు.



## కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా : హీరో నాగార్జున



**హైదరాబాద్ :** తన కుటుంబ సభ్యుల పట్ల నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై హీరో నాగార్జున ఎక్స్ వేదికగా స్పందించారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హీరో నాగార్జున పేర్కొన్నారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి అని కొండా సురేఖకు హితవు పలికారు. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండని సూచించారు. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం అని నాగార్జున స్పష్టం చేశారు. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను అని కొండా సురేఖకు నాగార్జున పేర్కొన్నారు.

## బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్..

-మొదటిపేజీ తరువాయి



వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.." పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చదంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం" అని హామీ ఇచ్చారు.

## హైడ్రా వాటినే కూల్చివేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

ఇంకా డీపీఆర్ రూపొందించని ప్రాజెక్టులో అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలని నిలదీశారు. మూసీని ప్రక్షాళన చేస్తామని గతంలో కేసీఆర్ కూడా చెప్పారని, ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ వాళ్లు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా కూల్చివేతలపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. తప్పుడు ప్రచారం చేసేవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని చెరువులకు పూర్వవైభవం తీసుకు వస్తామన్నారు. కేసీఆర్ కనిపించడం లేదని, ఆయన ఎక్కడ ఉన్నారో చెప్పాలని కేటీఆర్‌ను ప్రశ్నించారు.

## కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలి.. హరీశ్‌రావు డిమాండ్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను ఈ ట్వీట్‌కు జతపరిచారు హరీశ్‌రావు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటు చేసిందే కేటీఆర్ అని ఆమె ఆరోపించారు. నాగచైతన్య, సమంత జంట విడిపోవడానికి కేటీఆర్ కారణమంటూ మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజ్ కూడా సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. 'ఏంటీ సిగ్గులేని రాజకీయాలు.. సినిమాల్లో నటించే ఆడవాళ్లంటే చిన్నచూపా..? అంటూ ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొండా సురేఖ వ్యాఖ్యలను హీరో నాగార్జున కూడా ఖండించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి అని కొండా సురేఖకు నాగార్జున హితవు పలికారు. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండని సూచించారు. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం అని నాగార్జున స్పష్టం చేశారు. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను అని కొండా సురేఖకు నాగార్జున పేర్కొన్నారు.

## రుణమాఫీ ఆలస్యం కావడంపై జగ్గారెడ్డి వివరణ

**దేటా సరిగా లేకపోవడం వల్లే రుణమాఫీ ఆలస్యమవుతోందని వెల్లడి**

**ఇప్పటికే రూ. 18 వేల కోట్లు మాఫీ చేశామన్న జగ్గారెడ్డి**

**ప్రధాని మోదీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారా? అని ప్రశ్న**

రైతులకు రుణమాఫీ ఆలస్యం కావడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. తాము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని, డేటా సరిగా లేకపోవడంతో మిగిలిన రుణమాఫీ ఆలస్యమవుతోందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామన్నారు. ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రూ. 18 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. దాచుకోవడానికి ఏమీలేదని, డేటా సరిగా లేకపోవడం వల్లే మిగిలిన రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీ జరగలేదని బీజేపీ నేతలు ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో తన ఉనికిని పెంచుకోవడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే తమ ప్రభుత్వంపై బురద జల్లుతోందన్నారు. విదేశాల నుంచి నల్లధనం తెస్తానని చెప్పిన ప్రధాని మోదీ దానిని తెచ్చారా? అని నిలదీశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఆయన చెప్పిన ప్రకారం ఈ 11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని... కానీ, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని నిలదీశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న బీజేపీ ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పి, రెట్టింపు చేశారని ఆరోపించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తులం రూ. 28 వేలుగా ఉన్న బంగారం ఇప్పుడు రూ. 1 లక్షకు పెరిగిందని మండిపడ్డారు. అన్నింటి ధరలు పెంచినా ప్రజలు తమనే గెలిపిస్తున్నారని బీజేపీ వాళ్లకు కళ్లు నెత్తికెక్కాయని ధ్వజమెత్తారు. బీజేపీ వాళ్లలా నటన తమకు రాదని, తాము ప్రాక్టికల్‌గా ఉంటామన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 3 అక్టోబర్ 2024

# ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):దసరా నవరాత్రుల్లో భాగంగా ఎంగిలిపులా బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పద్మ నాయక్ చే కలిసి హస్తినపురం డివిజన్ పరిధిలోని డి.ఆర్.డి.ఎల్.కాలనీవాసుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# జైపూరి కాలనీ లో శ్రమ దాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):బుధవారం రోజు నాగోల్ డివిజన్ జైపూరి కాలనీ లో వాటర్ ప్లాంట్ గ్రౌండ్ లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ హాజరై శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని జిహెచ్ఎంసి వారికి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్ జైపూరి కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి, ఉపాధ్యక్షుడు పగిడిమర్రి శంకర్, జాయింట్ సెక్రెటరీ కస్తూరి అశోక్, యాదిలాల్, కాలనీవాసులు జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ,జయంతి సందర్భంగా నివాళులర్పించిన జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరి..కాలనీ వాసులు..



ప్రజావినికిడి,(నాగోల్): గాంధీ జయంతి పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినజైపూరి కానీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అహింస ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ కీలకపాత్ర పోషించారని వారు పేర్కొన్నారు. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసతో గడగడలాడించిన గాంధీజీ సిద్ధాంతాలు ప్రజలకు ఎల్లప్పుడూ, ఆదర్శమేనని అన్నారు.అదేవిధంగా స్వాతంత్రం వచ్చాక మాజీ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి తీసుకొచ్చిన అనేక సంస్కరణలు,సంక్షేమ అభివృద్ధి ఫలాలు వారి సేవలు మర్చిపోలేనివని కొనియాడారు.ఆ త్యాగదనుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్యామల యాదగిరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్యామల యాదగిరివైస్ ప్రెసిడెంట్ పగిడిమర్రి శంకర్ఉపాధ్యక్షులు కార్యదర్శులు కస్తూరి అశోక్,ఆర్గనైజర్ యాథిలాల్,కృష్ణ, రాములు,శ్రీశైలం,మాధవి,యాదమ్మ దశరథ జిహెచ్ఎంసి సూపర్వైజర్ చారి, అండాలు, సుశీల జైపూరి కాలనీ వసూలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాగోల్ శ్రీనివాస్‌నగర్ (విశాలాంధ్ర )కాలనీలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు..




ప్రజావినికిడి,(నాగోల్): నాగోల్ డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ (విశాలాంధ్ర )కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ స%శీ%బరాలు ఎంతో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కాలనీ మహిళలు అందరు కలిసి ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. అనంతరం కాలనీ మహిళలు మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మని అన్నారు. గత 15 ఏళ్ళ నుండి ప్రతి ఏటా ఈ విధంగానే ఇక్కడ బతుకమ్మ ప%శీ%డుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.ఒక బతుకమ్మనే కాకుండా ప్రతి ప%శీ%డుగను కూడా ఎంతో ఐక్యమత్యంగా నిర్వహించుకుంటామని అన్నారు.బతుకమ్మను ఎందుకు నిర్వహించుకుంటారని అనే విశేషాన్ని చాలా చక్కగా తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఎంగిలివూలబతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వారు ఏర్పాటు చేసుకున్న కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు,పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీ,శాస్త్రిల జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..

## బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):ఈ తరానికే కాదు ఏ తరానికైనా మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి ఇలాంటి మహనీయులే ప్రజలకు ఆదర్శమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్,మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిలు కొనియాడారు. అక్టోబర్ 2 పురస్కరించుకొని మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతులను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గంజ్ రోడ్డులో గల మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ప్రముఖ సీనియర్ నేత నాగిళ్ల గోపాల్ గుప్తా, బీఆర్ఎస్ స్థానిక కౌన్సిలర్లు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ,అహింస ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ కీలకపాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసతో గడగడలాడించిన గాంధీజీ సిద్ధాంతాలు ప్రజలకు ఎల్లప్పుడూ, ఆదర్శమేనని అన్నారు.అదేవిధంగా స్వాతంత్రం వచ్చాక మాజీ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి తీసుకొచ్చిన అనేక సంస్కరణలు,సంక్షేమ అభివృద్ధి ఫలాలు వారి సేవలు మర్చిపోలేనివని కొనియాడారు.ఆ త్యాగదనుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,సీనియర్ నేతలు నాగిళ్ల గోపాల్ గుప్తా,యాదవ చారి, వంకాయల నారాయణరెడ్డి,ఈట గణేష్, సుధీర్,రవి యాదవ్,కౌన్సిలర్లు మహేశ్వరి,పిల్లి శారద శేఖర్,శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి,కానుగు అనంతయ్య,జూపల్లి శంకర్,చిన్న, పాండురంగారెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్, మురళి యాదవ్,గౌస్ జానీ,చెన్నయ్య, సునీల్,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీలాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..




ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ లోని గంజ్ లో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,కమిషనర్ వెంకన్న,కౌన్సిలర్ మహేశ్వరి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెడిసెంట్ కొంకళ్ళ చెన్నయ్య,, నేతలు చెంది తిరుపతి రెడ్డి,బాబర్ ఖాన్,అగ్గనూర్ బస్వ%శీ%,శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీం,రాజేందర్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,ముబారక్ అలీ ఖాన్,రఘు నాయక్,బాలరాజు గౌడ్,ఖదీర్,కొప్పునూరి ప్రవీణ్ వాసు, జగదీష్,నరేష్, సత్తయ్య,మన్నే రవి,రాజు నాయక్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీకి నివాళులర్పించిన దశరథ్



ప్రజావినికిడి,(అంబర్ పేట్): తిలక్ నగర్ బస్తీ కమిటీ అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి. జె.దశరథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీకి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలను పంచారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది సావెళ్ళ సత్యనారాయణ, రాజేశ్వర్,నాంపల్లి నర్సింగ్ రావు,పవన్, రాజు,బాల్ రాజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ 155వ జయంతి వేడుకలు



ప్రజావినికిడి,(అంబర్ పేట్): జాతి పిత మహాత్మా గాంధీజీ 155వ జయంతి వేడుకలను అంబర్పేటలో ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ నాయకుడు బాను ప్రకాష్, కేవైసి సత్యనారాయణ ఏర్పాటు చేసిన వేడుక సభలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి.జె.దశరథ్ పాల్గొని ప్రసంగించారు. జాతి పితగా ఈ దేశానికి మహాత్మాగాంధీ చేసిన సేవలను స్మరించు కొంటూ బాపూజీ చూపిన మార్గంలో నేడు యువత ముందుకు తీసుకు పోవాలన్నారు. దేశనికి స్వాతంత్రం తేవడంలో గాంధీజీ ఒకరని కొనియాడారు.మాజీ ప్రధాన మంత్రి జై జవాన్,జై.కిసాన్ నినాదంతో ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నేడు కావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమములో బాను ప్రకాష్, సత్యనారాయణ, నర్సింగ్ రావు,చారి, కిరణ్,వెంకటేష్ చౌదరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాక్ టౌన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు..




ప్రజావినికిడి,(నాగోల్): డివిజన్ పరిధి రాక్ టౌన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాక్ టౌన్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఎంగిలిపూల బతుకమ్మ నంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కాలనీ మహిళలు అందరు కలిసి ఆటపాటలతో కోలాటాలతో బతుకమ్మ ఆడారు. అనంతరం కాలనీ మహిళలు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మని అన్నారు.గత 20 ఏళ్ళ నుండి ప్రతి ఏటా ఈ విధంగానే ఇక్కడ బతుకమ్మ వండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.ఒక బతుకమ్మనే కాకుండా ప్రతి వండుగను కూడా ఎంతో ఐక్యమత్యంగా నిర్వహించుకుంటామని అన్నారు.స్థలంలో కూడా సరిపోనంత మహిళలు ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటారని అన్నారు. ఎప్పుడెప్పుడా బతుకమ్మ పండుగ వస్తుందని ఎదురుచూస్తామని అన్నారు అంత సందడిగా నిర్వహించుకుంటామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఎంగిలివూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వారు ఏర్పాటు చేసుకున్న కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు,పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మరో రెండు రోజులపాటు తేలికపాటి వర్షాలు



**ప్రజావినికిడి,హైదరాబాద్ :** తెలంగాణలో మరో రెండు రోజులపాటు ఒక మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కింది స్థాయి గాలులు ప్రధానంగా పశ్చిమ వాయువ్య దిశల నుండి వీస్తున్నట్టు తెలిపింది. గురువారం ఉరుములు మెరుపులతో పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ , కామారెడ్డి, మమబూబ్ నగర్, నాగర్‌కర్నూల్ ,వనపర్తి, నారాయణపేట్ , జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ నగరం పరిధిలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా సంగారెడ్డిలో 107 మి.మి వర్షం కురిసింది. మొగ్ధంపల్లిలో 98.,హత్నూరలో 61.7, కామారెడ్డి జిల్లా గాంధారలో 50 మి.మి చొప్పున వర్షం కురిసింది.

# రాఘవేంద్ర నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం..

### ముఖ్య అతిధిగా హయత్ నగర్ కోర్టు జడ్జి సల్మాన్ ఫాతిమా..



ప్రజావినికిడి,(హయత్ నగర్): రాఘవేంద్ర నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం,గాంధీ జయంతి అలాగే 8వ సంఘ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడినది. ఈ సమావేశానికి హయత్ నగర్ కోర్టు జడ్జి సల్మాన్ ఫాతిమా,కళ్లెం నవజీవన్ రెడ్డి కార్పొరేటర్ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు పోషించవలసిన బాధ్యత కుమారులది కూతుళ్ళదని,తప్పక పోషించాలని,లేనిచో చట్టరీత్యా శిక్షలు ఉంటాయని,ఒకవేళ తల్లిదండ్రులు తమ ఆస్తులను పిల్లల పేర్లు మీద రాసినప్పటికీ తిరిగి తీసుకుని హక్కు ఉంటుందని,సీనియర్ సిటిజన్స్ కు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే న్యా య సేవ సదన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించడం తో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ముఖ్య అతిథులు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ జయంతి,లాల్ బహదూర్ శాస్త్రి పటానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలను అందరూ పాటించవలసిన అవసరం తెలియజేశారు. సీనియర్ సిటిజన్స్ సంఘ సేవలు ఎంతో గొప్పగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు ,అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. క్యారం డబుల్ అచ్చయ్య,రాధాకృష్ణ విన్నర్ గా,రవీందర్ రెడ్డి హరినాథ్ బాబు రన్నర్ గా విజేతలయ్యారు. క్యారం సింగిల్స్ లో వెంకటేశ్వరరావు విన్నర్ గా అచ్చయ్య రన్నర్ గా గెలుపొందారు. మ్యూజికల్ చైర్ లో బెజవాడ నరహరి ప్రథమ బహుమతి,నాగ శేషులు ద్వితీయ బహుమతి సాధించారు. బంతి విసిరే ఆటల కైలాసనాద్ ప్రథమ బహుమతి,లింగారెడ్డి ద్వితీయ బహుమతి సాధించారు. మహిళలకు జడ్జి క్యారం బోర్డు,చెస్ బోర్డులను సొంత గిఫ్ట్ గా సమర్పించారు. ఈ సమావేశానికి రాఘవేంద్ర నగర్ సీనియర్ సిటిజన్స్ మరియు సంక్షేమ సంఘం అధ్యక్షులు రాపోలు నరసయ్య అధ్యక్షత వహించారు. వయోధికుల సమస్యలను ముందుగా స్థానికంగా కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని,ఆ తర్వాత మెయింటెనెన్స్ ట్రిబనల్కు, అవసరమైతే రక్షణ శాఖ వాళ్ళ సహకారం తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని వయోధికులకు మేమున్నామన్న భరోసా కల్పిస్తున్నామని తెలియజేశారు. కార్యదర్శి బుచ్చిరెడ్డి సంఘ నివేదికను సమర్పించారు. కోశాధికారి హరినాథ్ బాబు ఆర్థిక నివేదికను తెలియజేశారు. జిల్లా టాస్క ఉపాధ్యక్షులు ఎల్బీనగర్ ఆసరా ఉపాధ్యక్షులు పి. ప్రతాపరెడ్డి,టాస్క కార్యదర్శి మరియు ఆసరా హయత్ నగర్ ఉపాధ్యక్షులు పి. యాదిరెడ్డి,రంగారెడ్డి జిల్లా టాస్క అధ్యక్షులు కె మధుసూదన్ రెడ్డి, ఆసరా హయత్ నగర్ కమిటీ కార్యదర్శి హరినాథ్ బాబు వయోధికుల తల్లిదండ్రుల పోషణ రక్షణ చట్టము 2007 లోని అంశములను తెలియజేశారు. హయత్ నగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీనియర్ సిటిజన్స్ కు అండగా ఉంటాం అన్న భరోసా ఇచ్చారు. స్థానిక ప్రముఖ వైద్యులు జగదీశ్వర్ ప్రతినెల బిపి షుగర్ పరీక్షలతో పాటు ఉచిత కన్సల్టేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ మూడు కమిటీల సంఘం పెద్దలు కైలాస నాథ్,రవీందర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,హరినాథ్ బాబు, నరహరి,వెంకట్ రెడ్డి మరియు సమీప కాలనీల సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్స్ అధ్యక్ష కార్యదర్శులు ధీర నారాయణ,యాదగిరి , సత్తయ్య గౌడ్,బిక్షపతి మొదలగువారు పాల్గొన్నారు.


## మీర్ఖాన్ పేట గ్రామంలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్



ప్రజావినికిడి,(కందుకూరు): మండలం మీర్ఖాన్ పేట గ్రామంలో జాతపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని ఆయన తెలిపారుప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన అన్నారుఅహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయం. అని జాతిపిత చూపిన బాటను,దేశాన్ని కుల మతాలకు,తీతంగా ముందు తీసుకపోవడమే మన ముందున్న కర్తవ్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుండు నరసింహ, బొమ్మరాజు జంగయ్య,కొర్ని వెంకటేష్,సాగర్, కాకి వెంకటేష్,కొర్ని జంగయ్య దేరంగుల యాదగిరి,కాకి శ్రీరాములు జనార్దన్. లక్ష్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ద

## వి మెక్ లెన్స్ సంస్థఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం..





ప్రజావినికిడి,(కోతపేట):బుధవారంరోజు కొత్తపేట డివిజన్ తెలంగాణ పార్క్ లో గాంధీ జయంతి సందర్భంగా విమెక్ లెన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని కాంటీ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఉచితంగా కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు,మరియు చుట్టూ పక్కల కాలనీ వాసులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్,నాయకులు మంచి రాజేష్,జంగా రెడ్డి,రాకేష్ యాదవ్, శ్రవణ్,రైక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మూసిపరివాహక ప్రాంత ప్రజలతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హైడ్రా పై సమావేశం..

### మీ ఇండ్లను కాపాడే బాధ్యత నాది.. : ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చైతన్యపూరి అలాగే కొత్తపేట డివిజన్ పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న చుట్టుపక్కల కాలనీవాసులు(భవాని నగర్,ద్వారాకపురం,గణేష్ పూరి కాలనీ,ఇంద్ర నగర్,ఫణిగిరి కాలనీ,మారుతీ నగర్,వినాయక నగర్,సత్య నగర్,బృందావన్ కాలనీ)వారిచే వారి యొక్క క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అధికారులు ఏ ఒక్క ఇంటిని ముట్టుకొనియమని తెలిపారు. ఇక్కడ నివసించే కాలనీవాసులు ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని,ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని,నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని,నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసి నీళ్లను త్రాగేవారని,రాను రాను మురికి కుపంగా మారిందని,నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్గా ఉన్నప్పుడు మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించామని,మూసి బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని,అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కు నేను 50 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయిస్తే చాలామంది ఇండ్లు కోల్పోతారని తెలియజేయగా దాని నిర్ణయం వెనక్కి తీసుకున్నారని తెలిపారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని తెలిపారు. లేకపోతే ఇక్కడ ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతలు అడ్డుకుంటాం అని తెలియజేశారు. ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుధామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,డివిజన్ల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,లింగాల రాహుల్ గౌడ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది మరియు పలువురు నాయకులు,కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్లోక ది గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ,దసరా వేడుకలు..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):అక్టోబర్ 2:శ్లోక ది గ్లోబల్ స్కూల్ అల్మాస్ గూడ శాఖలో నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిపారు. పాఠశాలలో నవరాత్రుల్లో నవదుర్గ అవతారాలను ఎలా పూజిస్తామో నవదుర్గ వేషధారణలో విద్యార్థులు అందరినీ అలరించారు. రావణ దహనం చేసి చెడుపై మంచి ఎప్పటికీ గెలుస్తుందని అందరికీ చూపించారు. పూలను బతుకమ్మగా పేర్చి ఆట పాటలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంజనాశ్రీ మాట్లాడుతూ,మన సంస్కృతీ సంప్రదాయాలను చిన్నప్పటి నుండి మన పిల్లలకు తెలియజేయడం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వివరించామని తెలిపారు. తమ విద్యార్థులు ప్రతి పండుగ విశిష్టతను కళ్లకు కట్టినట్లు వివరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించినకోలాటాలు ఆటాపాటలు అందరినీ అలరించాయి.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ..

### శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అన్నదానం..

### రావిరాల గ్రామానికి చెందిన లింగం ఆంజనేయులు ముదిరాజ్..

### మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆట పాట లతో..





ప్రజావినికిడి,(మహేశ్వరం):అక్టోబర్ 02, మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో ప్రతి అమావాస్యకు నిర్వహించే పల్లకి సేవా కార్యక్రమం అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జెన్నాయి గుట్ట లో ఘనంగా నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం అనంతరం నిర్వహించే అన్నదాన కార్యక్రమం రావిరాల గ్రామానికి చెందిన లింగం ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లింగం ఆంజనేయులు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని భగవంతుని అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన అన్నారు. వచ్చే భక్తులకు అందరికీ అంతా మంచి జరగాలని వారు కోరిన కోరికలు స్వామి వారు తీర్చాలని ఆయన స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమంత, నాగచైతన్య విడాకులకు కెటీఆర్ కారణం



ప్రజావినికిడి,హైదరాబాద్ :
మంత్రిగా ఉన్న సమయంలో కెటిఆర్ అనేక మంది సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని, సమంత, నాగచైతన్య విడిపోడానికి కారణం కెటిఆర్ అని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ తీరుతో సినీ పరిశ్రమలో కొంతమంది ఇబ్బంది పడ్డారని, కొందరు హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకుంటే మరికొందరు త్వరగా పెళ్లి చేసుకున్నారని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమలో ఈ విషయం బహిరంగ రహస్యమన్నారు. గతంలో ఎన్ కన్వేన్షన్‌ను కూల్చుతామని కెటిఆర్ సినీ హీరో నాగార్జునను బెదిరించారన్న ఆరోపణలు వచ్చాయని ఆ సమయంలో సమంత పేరు బయటకు వచ్చిందని, అందులో భాగంగానే సమంత, నాగచైతన్యకు విడాకులు అయ్యాయని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. గాంధీభవన్‌లో బుధవారం విలేకరులతో జరిగిన చిట్‌చాట్‌లో మరో మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లతో కలిసి మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ బిసి మహిళనైన తనపై అసభ్యకర పోస్టులు పెట్టడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచేలా పోస్టులు పెట్టాలని కెటిఆర్ ఆ పార్టీ కార్యకర్తలకు చెప్పినట్లు ఉందన్నారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా అందరినీ ఇబ్బందులకు గురిచేశారన్నారు. కెటిఆర్ మత్తు పదార్థాలకు అలవాటు పడి వారిని కూడా మత్తు పదార్థాలకు అలవాటు చేసి రేవ్ పార్టీలు నిర్వహించారని మంత్రి కొండా విమర్శించారు. బ్లాక్ మెయిల్ చేసి వాళ్ల జీవితాలతో కెటిఆర్ ఆడుకున్నారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. కెటిఆర్ మాదిరిగానే అందరూ ఉంటారని అనుకుంటున్నారని మంత్రి కొండా సురేఖ దుయ్యబట్టారు. అకౌంట్ తనది కాదని మాజీ మంత్రి కెటిఆర్ అంటున్నప్పుడు పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకత్వానికి చెప్పాలి కదా అని మంత్రి కొండా ప్రశ్నించారు. వారిని పార్టీ నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**అభ్యంతకర వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సుమోటోగా**

%బిఆర్ఎస్ పార్టీలో బొడిగ శోభ, రేఖా నాయక్, తనకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని మంత్రి కొండా ప్రశ్నించారు. మహిళలను బిఆర్ఎస్‌లో ఎదగనివ్వరని, కుటుంబ పాలన నడవాలన్న ఉద్ధేశ్యంతో తమకు పదవులు ఇవ్వలేదని మంత్రి కొండా ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై సోషల్ మీడియాలో చేసిన అభ్యంతకర వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుందన్నారు. తాము బిఆర్ఎస్ మాదిరిగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేయమని మంత్రి కొండా తెలిపారు. మూసీ చుట్టూ ఉన్న వారిని గుర్తించి వారికి డబుల్ బెడ్ రూం లు ఇచ్చిన తరువాత వారిని ఖాళీ చేయిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బతుకమ్మ పండుగకు ఏమీ ఇవ్వాలన్న దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బిఆర్ఎస్‌లో తాను ఐదేళ్లు పని చేశానని తన వ్యక్తిత్వం అందరికీ తెలుసని కొండా సురేఖ అన్నారు. కెటిఆర్‌కు తల్లి అక్క, చెల్లెలు లేరా? అని మంత్రి కొండా ప్రశ్నించారు. రాజకీయ విలువలు దిగజారిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తి చూపాలి తప్పితే వ్యక్తుల వ్యక్తిత్వాన్ని దెబ్బతీయవద్దని మంత్రి కొండా హితవు పలికారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి
శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్
(రి. నెం. 646/92)
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060.
ఆహ్వానము



శ్రద్ధ



సహనం

త్వమేవ మాతాచ పితా త్వమేవ ।
త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ ॥
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ ।
త్వమేవ సర్వం మమ దేవదేవ ॥

అక్టోబర్ - 2024 మాసములో
సంస్థాన్‌లో జరుగు విశేష పూజా కార్యక్రమములు / సేవలు

శ్రీ షిరిడి సాయిబాబా వారి 106 వ మహాసమాధి - పుణ్యతిథి ( దసరా) మరియు శ్రీ దేవీ నవరాత్రుల మహోత్సవములు, బతుకమ్మ వేడుకలు స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర తేది. 3-10-2024 గురువారము ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి తేది. 13-10-2024 ఆదివారము ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి వరకు శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్ నందు అత్యంత వైభవముగా నిర్వహించబడును.

కావున భక్తులందరూ ఈ ఉత్సవములలో మరియు అక్టోబర్ 24 మాసములో నిర్వహించు విశేష పూజా కార్యక్రమములు / సేవలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
కార్యవర్గము

# జాట్లదే ప్రాబల్యం..
# బీజేపీపై గుర్రు.. కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా

**చండీగఢ్:** హరియాణా అసెంబ్లీకి అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో జాట్ల ప్రాబల్యం చాలా ఎక్కువ. ఇప్పుడు ఈ సామాజిక వర్గమే బీజేపీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మరోవైపు జాట్ ఓట్లను పూర్తిగా తమ వైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. గంపగుత్తగా జాట్ల ఓట్లు ఎవరికి వెళ్తాయనేది ఆసక్తికరంగా మారింది.

**బీజేపీపై ఆగ్రహం..**

జాట్‌ల ప్రాబల్యం బీజేపీకి ఇబ్బందిగా మారింది. కాషాయ పార్టీ తమను నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లపాటు ముఖ్యమంత్రి పదవిని తమ వర్గానికి దూరం చేసిందనే కోపం జాట్లలో ఉంది. రైతుల ఆందోళనలను బీజేపీ అణచివేసిందనే ఆలోచన జాట్ సామాజిక వర్గంలో బలంగా పాతుకుపోయింది. మొత్తం 90 నియోజకవర్గాల్లో 37 చోట్ల జాట్‌లదే ఆధిపత్యం. వారు ఏ పార్టీకి మద్దతుగా నిలిస్తే ఆ పార్టీ విజయం సాధించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారత సైన్య నియామకానికి కొత్తగా తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకం జాట్‌లకు నచ్చలేదు. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోసం రైతులు చేస్తున్న ఆందోళనలను పట్టించుకోకపోవడం, రెజ్లర్ల ఆందోళనలను అణచివేయడానికి యత్నించడం, మనోహర్‌లాల్ ఖట్టర్‌ను తొలగించినప్పుడు జాట్ నేతకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకపోవడం ఇలాంటివన్నీ బీజేపీపై వ్యతిరేకతను పెంచాయి. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముఖ్యమంత్రిగా ఉన్న మనోహర్ లాల్ ఖట్టర్‌ను మార్చి ఓబీసీ నేత సైనీని బీజేపీ తీసుకొచ్చింది. తమ వర్గానికి చెందిన నేతను ముఖ్యమంత్రిని చేయలేదనే కోపం






జాట్ నేతల్లో మరింతగా బలపడింది. జాట్‌లు ఆగ్రహంగా ఉన్నారని గుర్తించిన బీజేపీ.. జాటేతర ఓట్లపై దృష్టి సారించింది. దీంతో జాటేతర అభ్యర్థులకు అధికంగా టికెట్లిచ్చింది. 2019లో 19, 2014లో ఇచ్చిన 24 మంది జాట్ అభ్యర్థులను బరిలోకి దింపగా.. ఈసారి కేవలం 16 మందినే నిలబెట్టింది. హరియాణాలో ఓబీసీలు 30 శాతం ఉంటారు. గణనీయ సంఖ్యలో ఉన్న ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవడం ద్వారా జాట్ల ద్వారా వచ్చే నష్టాన్ని భర్తీ చేయొచ్చని బీజేపీ భావిస్తోంది. కాంగ్రెస్‌కు జాట్‌లతోపాటు ముస్లింలు మద్దతుగా నిలుస్తున్నారు. బీజేపీ ధోరణి ఆ పార్టీకి కలిసొస్తోంది. జాట్లు, ముస్లింల ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**తిరుగుబాటు సమస్య**

టికెట్ ఆశించి భంగపడ్డ వారు సొంత పార్టీలపై తిరుగుబాటు చేసి స్వతంత్రంగా బరిలోకి దిగారు. దాదాపు 20 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలకు తిరుగుబాటుదారులు తలనొప్పిగా మారారు. బలమైన పోటీనిస్తే ఓట్లు చీలి ఎవరికి లాభిస్తుందోననే ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.

# న్యూఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద బలగాలు మోహరింపు

**టెహ్రాన్ :** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతుంది. మంగళవారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీగా క్షిపణి దాడులకు దిగింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం అక్కడి భారతీయులకు బుధవారం కీలక సూచన చేసింది. అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది. స్థానిక అధికారులు సూచించిన ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఇరాన్‌లోని భారతీయులకు విజ్ఞప్తి చేసింది. అలాగే ఏదైన అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు రాయబార కార్యాలయంలోని అధికారులతో సంప్రదించాలని స్పష్టం చేసింది. దేశంలోని తాజా పరిస్థితులను తమ కార్యాలయం ఎప్పటికప్పుడు గమనిస్తుందని టెహ్రాన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం తెలిపింది. ఇక ఇజ్రాయెల్ రాజధాని టెలి అవివ్‌లోని భారతీయ రాయబార కార్యాలయం మంగళవారం ఇదే తరహా ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దేశంలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో భారతీయులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అవసరమైతే తప్ప బయటకు వెళ్ల వద్దని పేర్కొంది. స్థానిక అధికారులు సూచించిన ఆదేశాలకు తూచా తప్పకుండా



పాటించాలని దేశ వాసులకు ఇజ్రాయెల్‌లోని భారతీయ రాయబార కార్యాలయం సూచించింది. అత్యవసర సమయాల్లో అవసరమైతే రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలంటూ 972-547520711, 0972-543278392 ఫోన్ నెంబర్లను సైతం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇక దేశంలోని పరిస్థితులను తమ కార్యాలయం ఎప్పటికప్పుడు గమనిస్తుందని స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్‌పై మంగళవారం ఇరాన్ దాదాపు 180 మిసైళ్లతో దాడి చేసింది. వాటిలో చాలా భాగం మిసైళ్లను ఇజ్రాయెల్ నాశనం చేసిన విషయం విధితమే. ఇక ఇరాన్, ఇజ్రాయెల్‌లోని ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ రెండు దేశాల యా దేశాలకు వెళ్లే ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని భారతీయులకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో 18 వేల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇక ఇరాన్‌లో 5 నుంచి 10 వేల మంది భారతీయులు ఉన్నారని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాలను వెల్లడించింది. ఇంకోవైపు దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద భద్రతను పెంచారు. గతంలో అంటే.. 2021, 2023లో బాంబు పేలుళ్లు సంభవించాయి. అదికాక.. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మిసైళ్ల దాడికి నిన్న తెగబడింది. దీంతో భారత ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమత్తమైంది. ఆ క్రమంలో మన దేశంలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద భారీగా బలగాలను మోహరించారు.

## ఢిల్లీలో డ్రగ్స్ కలకలం..



దేశ రాజధాని ఢిల్లీ నగరంలో అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లింగ్ ముఠాగుట్టు రట్టయ్యింది. 500 కిలోల కొకైన్‌ను ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విలువ రూ.2వేలకోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఈ కేసులో నలుగురు నిందితులను ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అరెస్టు చేసింది. పక్కా సమాచారం మేరకు స్పెషల్ టీం సౌత్ ఢిల్లీలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామని.. మార్కెట్‌లో విలువ రూ.2వేలకోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. ఇటీవల పోలీసులు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని.. ఇద్దరు ఆఫ్ఘన్లను అరెస్టు చేశారు. ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ముఠా గుట్టురట్టయ్యింది.

## గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి కృషి



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ (బుధవారం) మరో ముఖ్యమైన పథకాన్ని ఆవిష్కరించారు. జార్ఖండ్‌లో 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'ను ఆయన ప్రారంభించారు. ఏకంగా రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈ పథకం కింద 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందనున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' కింద సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, 5 కోట్లకు పైగామంది లబ్ది పొందుతారని తెలిపారు. " సుమారు రూ.80,000 కోట్ల నిధులతో ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌ను ప్రారంభించాను. సుమారు 63 వేల గిరిజన గ్రామాల అభివృద్ధిని కవర్ చేస్తుంది. సుమారు 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందుతారు. భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది" అని ప్రధాని మోదీ చెప్పారు. గిరిజన యువతకు చక్కటి విద్యావకాశాలు లభించినప్పుడే గిరిజన సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయని, ఇప్పటికే 25 స్కూల్స్‌కు శంకుస్థాపన జరిగిందని అన్నారు. ధరి ఆబాబ జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కాకుండా.. జార?ండ్‌లోని హజారీబాగ్‌లో మరో రూ.83,300 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాగా 17 రోజుల వ్యవధిలో ప్రధాని మోదీ జార్ఖండ్‌లో పర్యటించడం ఇది రెండవసారి. ఇక జార్ఖండ్ అభివృద్ధి కార్యక్రమాలపై ఎక్స్ వేదికగా కూడా మోదీ స్పందించారు. జార్ఖండ్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామిని అయ్యే అవకాశం ఇవాళ మరోసారి నాకు దక్కింది. కొన్ని రోజుల క్రితమే నేను జంషెడ్‌పూర్‌కు వచ్చాను. వందల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాను. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద జార?ండ్‌లోని వేలాది మంది పేదలకు సొంత పక్కా ఇళ్లు లభించాయి. ఇక రోజుల వ్యవధిలోనే జార?ండ్‌లో రూ.80 వేల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ పథకాలు గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి సంబంధించినవి" అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు



**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో క్షిపణులతో దాడుల నేపథ్యంలో ఆ రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం సూచలను జారీ చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దని భారతీయులకు సూచించింది. ఆ దేశంలో ఉన్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని కోరింది. సహాయ సహకారాల కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులు, భద్రతా పరిస్థితిలో తీవ్రతను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. భారతీయ పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలను నివారించాలని సూచించారు. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. కాగా, ఇజ్రాయెల్ ముఖ్య నగరమైన టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా అక్కడున్న భారతీయులకు తగిన సూచనలు జారీ చేసింది. భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు నివారించాలని, బయటకు రావద్దని, సురక్షిత షెల్టర్లలో ఉండాలని పేర్కొంది.

## గుట్కా తిని రోడ్డుమీద ఉమ్మేసే వాళ్లను ఇలా కట్టడి చేయొచ్చు... చిట్కా చెప్పిన గడ్కరి



**నాగపూర్:** గుట్కాలు తిని రోడ్ల మీద ఉమ్మేసే వాళ్లను కట్టబడి చేయడానికి కేంద్రం మంత్రి నితిన్ గడ్కరి ఓ చక్కటి ఐడియా ఇచ్చారు. పాన్, మషాలా, గుట్కాలు తిని రోడ్లమీద ఉమ్ములు వేసే వాళ్ల ఫోటోలు తీసి వార్తాపత్రికల్లో ప్రచురించాలని సూచించారు. గాంధీ జయంతి సందర్భంగా నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ బుధవారంనాడు నిర్వహించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో గడ్కరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రవేశాల్లో చెత్తాచెదారం పడేసే వాళ్లకు కూడా మంత్రి చురకలు వేశారు."మన దేశ ప్రజలు చాలా తెలివైన వాళ్లు. చాక్లెట్లు తిని దాని రేపర్లు రోడ్లపైనే పడేస్తుంటారు. ఇదే వ్యక్తి విదేశాలకు వెళ్లినప్పుడు చాక్లెట్ కాగితాలు జేబులో పెట్టుకుని హుందాగా వ్యవహరిస్తుంటారు. ఇక్కడ మాత్రం రోడ్లపై పడేస్తుంటారు" అని నవ్వుతూ చురకలు వేశారు. ఇందుకు చిన్నప్పుడు తానే ఒక ఉదాహరణ అంటూ కూడా చెప్పుకొచ్చారు. అప్పట్లో తాను కూడా చాక్లెట్ పేపర్లు బయటకు విసిరేసే వాడినని, అయితే ఇప్పుడు ఆ పద్ధతి మార్చుకున్నానని చెప్పారు. ఇప్పుడు తాను చాక్లెట్లు తింటే రేపర్ ఇంటికి వచ్చాక పారేస్తుంటానని చెప్పారు.

## స్వచ్ఛతా కార్యక్రమంలో ప్రధాని



గాంధీ జయంతి సందర్భంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాలను బుధవారంనాడు దేశవ్యాప్తంగా చేపట్టారు. ఏటా ప్రభుత్వం, ఇతర సంస్థలు స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పండారీ పార్క్‌లోని ఒక పాఠశాలలో స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్ని బ్రూమ్‌స్టిక్‌తో పరిసరాలను శుభ్రపరిచారు. పార్లమెంటు ఆవరణలో జరిగిన స్వచ్ఛతా కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పాల్గొన్నారు.

# బాబోయ్ అనిపిస్తున్న భాగ్యశ్రీ అందాలు..



టాలీవుడ్ లో ఈ మధ్య కొత్త భామలు తెగ సందడి చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఓవర్ నైట్ లోనే స్టార్స్ గా మారిపోతున్నారు. అలాంటి వారిలో బాగ్యా శ్రీ ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు కుర్రాళ్ళ క్రష్. మాస్ మహారాజా రవితేజ సరసన ఈ బ్యూటీ హీరోయిన్ గా చేసిన సంగతి తెలిసిందే. రవితేజ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన సినిమా మిస్టర్ బచ్చన్. డైరెక్టర్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నిరాశపరిచింది. తొలి సినిమాతోనే ఈ అమ్మడు అందరి మనసులు దోచేసింది. తన అందంతో ప్రేక్షకులకు ముఖ్యంగా కుర్రకారుకు పిచ్చెక్కించింది. సినిమా రిలీజ్ కంటే ముందు విడుదల చేసిన పోస్టర్స్, సాంగ్స్, టీజర్స్ లో ఈ బ్యూటీని చూసి ఫిదా అయ్యారు ఆడియన్స్. ఉత్తరాదికి చెందిన భాగ్యశ్రీకి సినిమా ఇండస్ట్రీలో పెద్దగా అనుభవం లేదు. ఇటీవల వచ్చిన హిందీ సినిమా 'చందు ఛాంపియన్'లో హీరోయిన్ గా నటించిందీ అందాల తార.అంతకు ముందు యారియాన్ 2లో నటించింది ఈ వయ్యారి. తెలుగులో మిస్టర్ బచ్చన్ తో ప్రేక్షకులను పలకరించిందీ ముద్దుగుమ్మ. ఈ సినిమా తర్వాత ఈ భామకు వరుసగా ఆఫర్స్ వస్తున్నాయని టాక్ వినిపిస్తుంది. కాగా సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది భాగ్యశ్రీ.




# దసరాకు గేమ్ ఛేంజర్ టీజర్

## సంగీత దర్శకుడు థమన్ వెల్లడి

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు థమన్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే ఇప్పటికే విడుదల చేసిన.. జరగండి జరగండి, రా మచ్చా, మచ్చా సాంగ్‌లు ఆన్‌లైన్‌లో దూసుకుపోతున్నాయి. అయితే ఈ సినిమా నుంచి టీజర్ ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇదే విషయాన్ని అభిమానులు థమన్‌ను అడిగారు. దీనికి సమాధానంగా దసరా కానుకగా రాబోతుందంటూ ప్రకటించాడు. దీంతో అక్టోబర్ 12న ఈ సినిమా టీజర్ రాబోతున్నట్లు తెలుస్తుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# విజయ్ దళపతి 69 టీంలోకి మమితా బైజు


కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటిస్తోన్న తాజా చిత్రం దళపతి 69 హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ మూవీ లవర్స్, అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే విజయ్‌తో పూజా హెగ్డే రొమాన్స్ చేయబోతుందని తెలియజేస్తూ అప్‌డేట్ కూడా షేర్ చేశారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ముందుగా వచ్చిన వార్తలే నిజమయ్యాయి ఈ చిత్రంలో ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇంకా టైటిల్ ఖరారు కానీ ఈ చిత్రం 2025 అక్టోబర్‌లో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో..ఇక రాజకీయాలపై ఫోకస్ పెట్టబోతున్నాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రం దళపతి కెరీర్‌లో చివరిది కాబోతుంది. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ మూవీ కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుందని టాక్ జోరుగా నడుస్తోంది. ఈ చిత్రంలో మరోసారి విజయ్ పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది



# అనుష్క పెళ్లి పీటలు ఎక్కనుందా?

స్టార్ నటి అనుష్క పెళ్లి కుదిరిందా..త్వరలోనే శుభవార్త వెలువడుతుందా.. ఇప్పుడు ఇదే వార్త హాట్ టాపిక్‌గా మారింది. అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి (. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ మంచి పేరు సంపాదించింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది.బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలాకాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట. అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది.

# ఓటీటీలోకి వచ్చేసిన '35 చిన్న కథ కాదు'..




ప్రియదర్శి నివేదా థామస్ విశ్వదేవ్ ఆర్ ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం '35 చిన్న కథ కాదు' ఈ సినిమాకు నందకిశోర్ ఇమాని దర్శకత్వం వహించగా.. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించారు. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక 'ఆహా'లో నేటి నుంచి ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఆహాలో ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతిలో బస్ కండక్టర్‌గా పని చేస్తుంటాడు ప్రసాద్ (విశ్వదేవ్ రాచకొండ). ఆయన భార్య సరస్వతి (నివేదా థామస్). వీరికి ఇద్దరు పిల్లలు అరుణ్, వరుణ్. అయితే తన భర్త పిల్లలే ప్రపంచంగా బతుకుతుంది సరస్వతి. చిన్నవాడు చదువులో పర్వలేదు కానీ పెద్దోడు అరుణ్‌కి మాత్రం లెక్కలు అంటే భయం. అవి అసలే అర్థం కావు. సున్నాకి ఏమీ విలువ లేనప్పుడు దానిపక్కన ఒకటి వచ్చి నిలబడితే పది ఎందుకవుతుందని లెక్కల మాస్టారు చాణక్య (ప్రియదర్శి)నే అడుగుతుంటాడు అరుణ్. ప్రాథమిక అంశాలనే ప్రశ్నిస్తే మిగిలేది జీరోనే అంటూ అరుణ్‌కి జీరో అని పేరు పెట్టి చివరి బెంచీకి పంపిస్తాడు. వరుణ్‌కు లెక్కలు రాకపోవడం వలన అతడిని ఫెయిల్ చేస్తాడు చాణక్య. దీంతో తన తమ్ముడు వరుణ్ క్లాస్‌లోనే కుర్చుంటాడు అరుణ్. అరుణ్ పాస్ అయ్యి స్కూల్ కంటిన్యూ అవ్వాలంటే లెక్కల్లో 35 మార్కులు తెచ్చుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లో వాళ్లు అరుణ్‌ను మందలించగా.. ఇంటి నుంచి పారిపోతాడు. అయితే కొడుకు ఇంటి నుంచి వెళ్లిపోతే.. అతడి తల్లి పడే ఆవేదన ఎలా ఉంటుంది. అరుణ్ లెక్కల పరీక్ష పాస్ అయ్యాడా లేదా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613